క్లుప్తంగా

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ములుగు రూరల్: గురుకుల పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శారద శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024–25 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. డిసెంబర్ 18 నుంచి జనవరి 06 వరకు విద్యార్థులు రూ.100 రుసుము చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గురుకుల పాఠశాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి ఫిబ్రవరి 11న ప్రవేశపరీక్ష నిర్వహిస్తారని అన్నారు. అవకాశాన్ని నాల్గవ తరగతి విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.

కాల్వ పూడికతీత పనులు



మల్హర్: మండలంలోని ఎడ్లపల్లి–రుద్రారం అటవీ ప్రాంతంలోని బొగ్గులవాగు ప్రాజెక్టు ప్రధాన క్వాలలో పూడికతీత పనులు మొదలు పెట్టినట్లు ఇరిగేష్ ఏఈ రాజేష్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. కలెక్టర్ ఫండ్ ద్వారా రూ. 4లక్షల వ్యయంతో పనులు చేపటుతున్నట్లు పేర్కొన్నారు. బొగ్గుల వాగు ప్రాజెక్టు నుంచి రుద్రారం పల్లెకుంట (7కిలోమీటర్ల) వరకు జేసీబీ సాయంతో పూడికతీతల పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.

క్రీడా పోటీలు



మల్హర్: మండలంలోని ఎడ్లపల్లి మోడల్ పాఠశాలలో శనివారం మండల స్థాయి ఇంటర్ స్కూల్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని మోడల్ స్కూల్, తాడిచర్ల, మల్లారం జిల్లా పరిషత్ పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలకు చెందిన విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు జెడ్పీటీసీ కొమల రాజిరెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్స్‌పాల్ వెంకటేష్, సర్పంచ్ స్వరూప, జంగిడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



మొగుళ్లపల్లి: వికసిత భారతం సంకల్ప్ యాత్రలో భాగంగా మండలంలోని మొగుళ్లపల్లి, బంగ్లాపల్లి గ్రామాల్లో శనివారం డిజిటల్ వీడియో ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ ధర్మారాజు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధికల్పన కోసం కేంద్ర ప్రభుత్వం అనేక రకాలైన రుణాలను అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతా ఉండాలి



మహాముత్తారం: ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఐలేష్ అన్నారు. శనివారం మండలంలోని పోలారం గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మాట్లాడుతూ.. బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకు సేవల గురించి ప్రజలకు వివరించారు. బ్యాంకు సిబ్బంది, స్థానిక సర్పంచ్ సరిత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సరుకుల పంపిణీ

భూపాలపల్లి రూరల్/టేకుమట్ల: ఆగస్టులో కురిసిన అతి భారీ వర్షాలకు భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి, టేకుమట్ల మండలంలోని కుందనపల్లి, చిట్యాల మండలం వెంచరామి గ్రామాల్లోని దాదాపు 520 మంది ముంపు బాధితులకు శనివారం నెస్లే, జేసీఐ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రఘునాథరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా జేసీఐ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు ఇన్‌చార్జ్ విశ్వేశర్‌రావు మాట్లాడారు. దేశవ్యాప్తంగా పేదలకు సాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ సభ్యుడు న్యాయవ్యాది చల్లూరి మధు ఉన్నారు.



వాజేడు: దరఖాస్తులు ఇస్తున్న అర్జిదారులు



వెంకటాపురం(కె): గ్రామ సభ నిర్వహిస్తున్న అధికారులు



ఏటూరునాగారం: ప్రజలకు వివరిస్తున్న ఎంపీడీఓ కుమార్

కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ

ఏటూరునాగారం: మండలంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల వద్ద లబ్ధిదారులు దరఖాస్తులు సకాలంలో అందించాలని జెడ్పీ సీఈఓ ప్రసూన రాణి అన్నారు. శనివారం మండలంలోని రొయ్యూర్, శంకరాజుపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆమె హాజరై దరఖాస్తుదారుల నుంచి పత్రాలను స్వీకరించారు. వారికి ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇంటిలో యజమానితో పాటు కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ కార్డు నంబర్లను నమోదు చేయాలన్నారు. ఎవరూ కూడా ఎలాంటి నగదు బయట ఇవ్వాల్సిన పనిలేదని, ప్రతి దరఖాస్తు ఫాం ఉచితంగానే ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఆరు గ్యారంటీలను అర్హులైన లబ్ధిదారులు అందడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజు, ఎంపీడీఓ కుమార్, తహసీల్దార్ సృజన్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

జనరల్ కౌంటర్ ఏర్పాటు

ఎలాంటి ఆధారాలు లేని వ్యక్తులు కూడా దరఖాస్తు చేసుకునే విధంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చర్యలు తీసుకుంది. తమకు నూతనంగా వివాహం జరిగిందని, తాము ఇక్కడే జీవిస్తున్నామని, తమకు ఎలాంటి ఆధారం లేదని వినతులు ఇచ్చే వారికోసం ప్రజాపాలన కౌంటర్ల వద్ద జనరల్ కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. దీనివల్ల ఎలాంటి ఆధారాలు లేని వ్యక్తులు సైతం ఇక్కడ దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కలిగింది. దీంతో ప్రజలు ఎలాంటి అసంతృప్తికి లోనవ్వకుండా నేరుగా దరఖాస్తులను సమర్పించి వారి వివరాలను నమోదు చేసుకుంటున్నారు.

వెంకటాపురం(కె): మండల పరిధిలోని బెస్తగూడెం, ఉప్పేడు వీరాపురం, వీరభద్రవరం గ్రామ పంచాయతీల్లోని పంచాయతీ కార్యాలయాల్లో



ఏటూరునాగారం: రొయ్యూర్‌లో వినతులు స్వీకరిస్తున్న జెడ్పీ సీఈఓ ప్రసూనరాణి

శనివారం ప్రజాపాలన గ్రామసభలను అధికారులు నిర్వహించారు. మండల అధికారులు టీమ్‌లుగా ఏర్పాడి పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహించి దరఖాస్తులను తీసుకుంటున్నారు. ఈకార్యక్రమంలో తాహసీల్దార్ సమ్మయ్య, ఎంపీడీఓ అద్దూరి బాబు, ఎంపీవో హనుమతరావు, మండల వ్యవసాయ అధికారి నర్సింహారావు, ఎస్సై ఆశోక్, తదితరులు ఉన్నారు.

వాజేడులో..

వాజేడు: మండల పరిధిలోని కృష్ణాపురం, చింతూరు, ఏడ్జర్లపల్లి గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలన కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. ప్రజల నుంచి భారీ సంఖ్యలో వచ్చిన దరఖాస్తులను అధికారులు తీసుకున్నారు. ఏడ్జర్లపల్లిలో తహసీల్దార్ శ్రీనివాస్, చింతూరులో ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు, కృష్ణాపురంలో ఎంపీడీఓ విజయ ఆధ్వర్యంలో ఐదు గ్యారంటీ పథకాలకు దరఖాస్తులను స్వీకరించారు. మూడు రోజుల్లో ఏడు గ్రామ పంచాయతీల్లో 2560 కుటుంబాలు ఉండగా అందులో 2252 కుటుంబాల వారు గ్యారంటీ పథకాలకు దరఖాస్తులను చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

3215 దరఖాస్తుల స్వీకరణ

ఏటూరునాగారం: మండలంలో ఇప్పటి వరకు 8 గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన ద్వారా 3215 మంది నుంచి దరఖాస్తులను స్వీకరించినట్లు ఎంపీడీఓ కుమార్ తెలిపారు. శనివారం ఒక రోజే 1759 దరఖాస్తులు వచ్చాయన్నారు. కోయగూడ ఎల్లాపురం, కొండాయి, రొయ్యూర్, శంకరాజుపల్లి గ్రామాల్లో శనివారం ప్రజాపాలన నిర్వహించారు. దరఖాస్తులు ఇవ్వనివారు ఉంటే గ్రామ పంచాయతీ కార్యదర్శికి అందజేయాలన్నారు. ఈనెల 31 జనవరి 1 తేదీలు సెలవు కావడంతో ఎక్కడ కూడా ప్రజాపాలన శిబిరాలు లేవన్నారు.

మూడోవరోజు దరఖాస్తుల వెల్లువ

మంగపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పాలన గ్రామ సభల్లో ఆరుగ్యారంటీ పథకాలకోసం ప్రజల నుంచి శనివారం దరఖాస్తులు వెల్లువలా వచ్చాయి. మండలంలోని కమలాపురం, కోమటిపల్లి, కొత్తూరుమొట్లగూడెం, పూరేడుపల్లిల్లో గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాపురంలో 1954, కోమటిపల్లిలో 451, కొత్తూరుమొట్లగూడెంలో 194, పూరేడుపల్లిలో 108 మంది నుంచి దరఖాస్తులను స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. కొందరికి దరఖాస్తు పత్రాలు అందక పోవడంతో పలు ఆన్‌లైన్ సెంటర్ల నిర్వాహకులు దరఖాస్తు పత్రాలను రూ 10 నుంచి రూ 30 వరకు విక్రయించి సొమ్ము చేసుకున్నారు. మండలంలో అత్యధిక జనాభా కలిగి ఉండటంతో అధికారులు మహిళలకు, పురుషులకు వేర్వేరుగా 12 కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ తుల రవి, తహసీల్దార్ వీరస్వామి, ఎంపీడీఓ శ్రీధర్, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, ఆర్ఐ కుమారస్వామి, ఎస్సై గోదారి రవికుమార్, ఐకేపీ, అంగన్‌వాడీ, ఆశవర్కర్లు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని నార్లాపూర్, తాడ్వాయి, గంగారం, కాటాపూర్ గ్రామాల్లో శనివారం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ప్రజల నుంచి ఆరు గ్యారంటీలకు దరఖాస్తులను స్వీకరించారు. మండల కేంద్రంలోని తాడ్వాయి గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రజాపాలన కేంద్రంలో దరఖాస్తులు చేసుకునేందుకు ప్రజలు బారులుదీరారు. అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో ప్రజాపాలన కేంద్రాలు కిక్కిరిసిపోయాయి. హెల్ప్‌లైన్ సిబ్బంది దరఖాస్తు ఫారాలను నింపి ప్రజలు ఇచ్చారు. ఈ నాలుగు ప్రజా పాలన కేంద్రాల ద్వారా 2273 దరఖాస్తులను స్వీకరించినట్లు ఎంపీడీఓ సత్యాఅంజనేయప్రసాద్ తెలిపారు.

వెంకటాపురం(ఎం): మండలంలో మూడవరోజు ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం కొనసాగింది. లక్ష్మీదేవిపేటలో 999 దరఖాస్తులు, లక్ష్మీపురంలో 208, కేశవపురంలో 803, వెల్తుర్లపల్లిలో 253 దరఖాస్తులు స్వీకరించినట్లు మండల స్పెషల్ ఆఫీసర్ పిల్లి శ్రీపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ శివకుమార్, ఎస్సై చల్లా రాజు, సర్పంచ్‌లు చెన్నోజు సూర్యనారాయణ, జగన్‌మోహన్‌రావు, గట్టు కుమారస్వామి, అధికారులు పాల్గొన్నారు.



ఎస్ఎస్ తాడ్వాయి: ఫారాలు నింపుతున్న హెల్ప్‌లైన్ సిబ్బంది



వెంకటాపురం(ఎం): వెల్తుర్లపల్లిలో..



వెంకటాపురం(కె): దరఖాస్తులు తీసుకుంటున్న అధికారులు

కార్మికులు సభ్యత్వ కార్డులు కలిగి ఉండాలి



టాడి ట్యాపింగ్ టెస్టు నిర్వహిస్తున్న ఎక్సైజ్ సీఐ

వెంకటాపురం(ఎం): తాటి చెట్టు ఎక్కే ప్రతి కల్లు గీతా కార్మికుడు సభ్యత్వ కార్డులు కలిగి ఉండాలని ములుగు ఎక్సైజ్ సీఐ సుధీర్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని పాలంపేటలో నూతనంగా తాటిచెట్టు ఎక్కుతున్న 35మంది గీతాకార్మికులకు టాడి ట్యాపింగ్ టెస్టింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. కల్లుగీతా వృత్తి ప్రమాదకరమైనదని, చెట్లు ఎక్కే సమయంలో గీతాకార్మికులు ఫోన్‌లో మాట్లాడవద్దని సూచించారు. సభ్యత్వ కార్డులు కలిగి ఉన్నవారికే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీతా కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, నాయకులు పొన్నం సంతోష్, కారుపోతుల సత్యం, రవీందర్, రత్నాకర్, క్షపతి, యాదయ్య, శ్రీను, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని వినతి

ఏటూరునాగారం: మండలంలోని చెల్పాక గ్రామ పంచాయతీ పరిధిలో ఎస్టీ, ఎస్సీలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని సర్పంచ్ చింత సుమతి రమేష్ పంచాయతీరాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్కను గోవిందరావుపేటలో కలిసి శనివారం వినతిపత్రం సమర్పించారు. అలాగే వేముల కుంట చెరువు, చెల్పాక పెద్దచెరువు, రాళ్లకుంట చెరువులకు మరమ్మతులు చేసి పొలాల్లోకి కాంక్రీట్‌తో కాల్వ నిర్మించాలని, లక్ష్మీదేవర, పోశమ్మ, రామాలయం, బన్నాజీబంధంలో సమ్మక్క సారలమ్మ ఆలయాల నిర్మాణానికి కృషి చేయాలన్నారు. బన్నాజీబంధం అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కోరారు. పంచాయతీ పరిధిలో 8 ప్రాంతాల్లో సైడ్ కాల్వల నిర్మాణం, 9 చోట్ల సీసీ రోడ్ల నిర్మాణం, జీసీసీ భవనం శిథిలావస్థలో ఉందని, దాని స్థానంలో నూతన భవనం నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని వేడుకున్నారు. అలాగే చెల్పాకలో అంగన్‌వాడీ 1, 2 కేంద్రాలకు పక్కా భవనాలు లేక అద్దె ఇంటిలోనే ఉన్నాయని, వాటికి నూతన భవనాలు మంజూరు ఇవ్వాలని సర్పంచ్ సుమతి రమేష్ కోరారు. ఈ విషయంపై మంత్రి స్పందించి కావాల్సిన ఏర్పాట్లు చేస్తామన్నారని తెలిపారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

కాటారం: వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడుపొద్దని ఎస్సై అభినవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు వాహనదారులకు డ్రంకెన్‌డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. నూతన సంవత్సర వేడుకల పేరిట వాహనదారులు మద్యం సేవించి రోడ్డుపైకి రావద్దని తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

చిట్యాల: మండలంలోని చింతకుంటరామయ్యపల్లి గ్రామానికి చెందిన బుట్టి కొమురయ్య ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని జాతీయ మానవ హక్కుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య శనివారం పరామర్శించారు. ఆయన వెంట రాష్ట్ర ఈసీ సభ్యుడు కొటగిరి సతీష్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు దుంద్ర కుమార్ యాదవ్, జిల్లా ప్రచార కారదర్శి గాలి సుధాకర్ యాదవ్, మండల అధ్యక్షుడు ఉయ్యాల రమేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి భానుప్రకాష్, ఉపాధ్యక్షులు శ్రీపతి రమేష్, నాయకులు క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ములుగు రూరల్: మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన దివంగత మాజీ జెడ్పీ చైర్మన్ కుసు జగదీశ్ తమ్ముడు జయప్రకాశ్ ఇటీవల మృతి



ములుగు రూరల్: పరామర్శిస్తున్న మంత్రి సీతక్క

చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క పరామర్శించారు. ఈ మేరకు శనివారం జయప్రకాశ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

‘సమస్యలు పట్టించుకోని అధికారులు’



మాట్లాడుతున్న పాయం సత్యనారాయణ

వెంకటాపురం(కె): జిల్లాల పునర్ విభజనతో ములుగు జిల్లాలో కలిసిన వెంకటాపురం, వాజేడు మండలాల సమస్యలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములుగు జిల్లా అధికారులు పట్టించుకోవటం లేదని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆవరణంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ హుక్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త జిల్లాల పేరుతో ఆదివాసీలను విచ్ఛిన్నం చేసిందని అన్నారు. వెంకటాపురం, వాజేడు మండలాల ప్రజలను ఓటు బ్యాంక్‌గానే రాజకీయ పార్టీలు చూస్తున్నాయని ఆరోపించారు. గోండ్వానా సంక్షేమ పరిషత్ నాయకులు సాయి, ముత్యాలు, ప్రతాప్ ఉన్నారు.

హాస్టల్ తనిఖీ

మల్హర్: మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్ హాస్టల్‌ను జెడ్పీటీసీ అయిత కొమల రాజిరెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ హాస్టల్ వసతులపై విద్యార్థులతో అడిగి తెలుసకున్నారు. హాస్టల్‌లో సమస్యల ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా కల్పించారు.

అయోధ్య రాముడి అక్షింతల శోభాయాత్ర

వెంకటాపురం(ఎం): అయోధ్య నుంచి వచ్చిన రాముడి అక్షింతలతో మండల కేంద్రంలోని గుడియమ్మ గుడి నుంచి శ్రీరామాంజనేయస్వామి ఆలయం వరకు భజనమండలి ఆధ్వర్యంలో ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. సర్పంచ్ మేడబోయిన అశోక్, భజనమండలి అధ్యక్షుడు పల్నాటి రమేష్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పోశాల వీరమల్లు ఆధ్వర్యంలో అక్షింతలతో కూడిన తొమ్మిది కలశలతో పాటు పల్లకిలో సైతం అక్షింతల బ్యాగును డప్పు చప్పుళ్ల మధ్య రామాంజనేయస్వామి ఆలయానికి తీసుకవచ్చి భద్రపరిచారు. జనవరి 2 నుంచి ఇంటింటికీ అయోధ్య అక్షింతలను అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయ చైర్మన్ నరెడ్ల భాస్కర్, శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు సంచాలన సమితి కన్వీనర్



అక్షింతలను తీసుకొస్తున్న గ్రామస్తులు

రామగిరి శ్రీనివాస్, సభ్యులు చింతిరెడ్డి రమణారెడ్డి, ముప్పు పూర్ణేందర్, పల్నాటి సురేష్, బూర సమ్మయ్య, స్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

కాటారం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సంస్థ సభ్యులు విద్యార్థులతో కేక్ కట్ చేయించి స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ సభ్యులు మాట్లాడుతూ.. పేద విద్యార్థుల కోసం సంస్థ ద్వారా పలు రకాల సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేలా వారితో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరిపినట్లు తెలిపారు. పేద విద్యార్థులకు సహకరించేందుకు యువతీ యువకులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు



బ్యాగులు అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

కొట్టె సతీశ్, కడారి విక్రమ్, ఆదిత్యరావు, పున్నం సతీశ్, పవన్, బన్నీ, బబ్బులు, సీఆర్పీఎఫ్ జవాన్ మనోహర్, పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్, నర్సయ్య, రాములు, గీత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా దరఖాస్తు పత్రాలు పొందాలి

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని వార్డుల వారీగా అందిస్తున్న ప్రజాపాలన దరఖాస్తులను ప్రజలు ఉచితంగా పొందాలని ఏటూరునాగారం పంచాయతీ కార్యదర్శి రమాదేవి అన్నారు. గ్రామంలోని ప్రజలకు వార్డుల వారీగా సిబ్బందితో అందిస్తూ వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రాంగణంలో జనవరి 2న ఉదయం 8 గంటలకు ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. హెల్ప్ డెస్క్ కూడా ఉంటుందన్నారు. పాత ఆధార్ కార్డులతో దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. అప్‌డేట్ కోసం శ్రమించాలిస్న అవసరం లేదన్నారు. ఏటూరునాగారం, గంటలకుంట, చింతలపాడు, ఆకులవారిఘణపురం, క్రాస్‌రోడ్డు, ఎక్కెల, బూటారం, తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలు సైతం హైస్కూల్‌లోనే దరఖాస్తులు ఇవ్వాలన్నారు. ఎవరికి ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్, వెంకన్న, ప్రణయ్, కుమార్, అనిల్, లక్ష్మీనారాయణ, సత్యం, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తు పత్రాలు ఇస్తున్న రమాదేవి

వ్యసనాలకు దూరంగా ఉండాలి

భూపాలపల్లి అర్బన్: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటు సన్మార్గంలో నడుచుకోవాలని స్థానిక సీఐ రాంనర్సింహారెడ్డి విద్యార్థులకు సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల కళాశాలలో విద్యార్థులకు గంజాయి, మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని, డ్రగ్స్ గంజాయికి బానిసై వారి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఎవరైనా గంజాయి అమ్మితే ఉపేక్షించేది లేదని, కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. సైబర్ నేరాలపై యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం, అకౌంట్‌కు సంబంధించిన ఓటీపీ, పిన్, ఇతర సమాచారం ఇవ్వద్దన్నారు. ఎస్సైలు శ్రీలత, శ్రావణ్, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ రాంనర్సింహారెడ్డి

కన్నెపల్లిలో ట్రాన్స్‌ఫార్మర్ చోరీ

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కన్నెపల్లి(మెట్‌పల్లి) పంచాయతీ శివారు పంట భూముల్లో విద్యుత్ స్తంభాలకు అమర్చిన ఇందిర జలప్రభకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. శనివారం ఎన్పీడీసీఎల్ లైన్ ఇన్‌స్పెక్టర్ రంగు సదానందం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో ఎస్సై లక్ష్మణ్‌రావు, ఫోరెన్సిక్ అధికారులతో విచారణ చేపడుతున్నారు. చోరీకి గురైన ట్రాన్స్‌ఫార్మర్ 16వాట్స్ కెపాసిటీ కాగా, అందులోని కాపర్ వైర్ రూ.10వేల వరకు ఉంటుందని, అసలు ట్రాన్స్‌ఉర్మర్ ధర రూ. 80–90వేల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు.



పరిశీలిస్తున్న ఎస్సై లక్ష్మణ్‌రావు